CAREERINDIA

SET – 4

Series : HRK/C

Code No. **57**

Roll No. | | | | | | | |

Candidates must write the Code on the title page of the answer-book.

- Please check that this question paper contains **8** printed pages.
- Code number given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **13** questions.
- **Please write down the Serial Number of the question before attempting it.**
- 15 minutes time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the students will read the question paper only and will not write any answer on the answer-book during this period.

# SUMMATIVE ASSESSMENT – II

## తెలుగు

## TELUGU (TELANGANA)

*సమయం : **3** గంటలు]* *[మొత్తం మార్కులు : **90***

*Time allowed : **3** hours]* *[Maximum marks : **90***

*The Question Paper is divided into **four** sections :*

| | | | |
|---|---|---|---|
| Section A | : | Reading Comprehension | **12** marks |
| Section B | : | Writing | **14** marks |
| Section C | : | Grammar | **20** marks |
| Section D | : | Literature | **44** marks |

www.careerindia.com

CAREERINDIA

## భాగం – ఎ

1. ఈ కింది గద్యాంశాన్ని చదివి, అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం ఎంచుకుని రాయండి :

**6 × 2 = 12**

కాకతీయుల కాలంలో శిల్పకళ పోషించబడింది. ఓరుగల్లు రాజులు వారి సామంతులు ఎన్నో దేవాలయాలు కట్టించారు. ఓరుగల్లు కోటకు నాలుగు దిక్కులా హంస శిఖరాలు కలిగిన పెద్ద శిలాస్తంబాల మహాద్వారాలు ఉండేవి. అందులో ఇప్పుడు రెండు మాత్రమే మిగిలాయి. కాకతీయులు హనుమకొండలో వేయిస్తంబాల గుడి కట్టించారు. ఓరుగల్లుకు నలభైమైళ్ళ దూరంలో రామప్ప గుడి ఉంది. దానిని క్రీ.శ. 1162 లో రుద్రసేనాని అనే రెడ్డి సామంతుడు కట్టించాడు. ఆ గుడిలోని విగ్రహాలు, స్తంబాలపై శిల్పాలు నాట్యకత్తెల విగ్రహాలు చాలా అందమైనవి. జాయ సేనాని సంస్కృతంలో రచించిన నాట్యశాస్త్రమునందు ఉదాహరణలు ఈ నాట్యకత్తెల విగ్రహాలే. ఈ దేవాలయ గర్భగుడి ద్వారంపై తెలంగాణ ప్రసిద్ధమైన పేరిణి నృత్య భంగిమలు చెక్కబడ్డాయి. త్రిపురాంతకంలో కాకతీయులు ఎత్తయిన గోపురాలు కట్టించారు. వీటిని విమానములు అంటారు. పాలమూరుకు దగ్గరలోగల బూదుపూరు మరియు వడ్డెమానులలో గోనబుద్ధారెడ్డి కూతురైన కుప్పమ్మ అందమైన శివాలయాలు కట్టించింది. పిల్లలమర్రి గ్రామంలో నామిరెడ్డి మనోహరమైన దేవాలయాలు కట్టించాడు.

**ప్రశ్నలు :**

(i) కాకతీయులు హనుమకొండలో ఏ గుడి కట్టించారు ?

(అ) లేపాక్షి గుడి (ఆ) వేయి స్తంబాల గుడి

(ఇ) రామప్ప గుడి (ఈ) సిద్ధప్ప గుడి

(ii) రామప్పగుడి ఎవరు కట్టించారు ?

(అ) జాయ సేనాని (ఆ) గోన గన్నారెడ్డి

(ఇ) కుప్పమ్మ (ఈ) రుద్రసేనాని

(iii) తెలంగాణలోని ప్రసిద్ధమైన నృత్యం ఏది ?

(అ) కూచిపూడి (ఆ) పేరిణి

(ఇ) భరతనాట్యం (ఈ) మణిపురి

www.careerindia.com

CAREERINDIA

(iv) ఓరుగల్లు మహాద్వారాలపై ఏమి ఉంటాయి ?

(అ) అశ్వ శిఖరాలు (ఆ) గజ శిఖరాలు

(ఇ) హంసల శిఖరాలు (ఈ) నాట్యకత్తెల విగ్రహాలు

(v) సంస్కృతంలో నాట్య శాస్త్రమును ఎవరు రచించారు ?

(అ) జాయ సేనాని (ఆ) రుద్రమదేవి

(ఇ) ప్రతాపరుద్రుడు (ఈ) గోన గన్నారెడ్డి

(vi) కాకతీయులు కట్టించిన ఎత్తయిన గోపురాలను ఏమంటారు ?

(అ) శిఖారలు (ఆ) విమానములు

(ఇ) మండపాలు (ఈ) మహాద్వారాలు

## భాగం – బి

2. కింద సూచించిన పేరు, చిరునామాలతో విషయాన్ని వివరిస్తూ లేఖ రాయండి. **1 × 8 = 8**

పర్యావరణ పరిరక్షణలో భాగంగా జల కాలుష్యాన్ని నివారించుటకు మట్టి గణపతిని పూజించడం ఎందుకు అవసరమో ప్రజలందరకు తెలిసేలా పత్రికా సంపాదకులకు శ్రీనగర్ కాలనీ, హైదరాబాదు నుండి దీపక్ రాసినట్లుగా లేఖ రాయండి.

3. నీ పేరు అజయ్, కరీంనగర్ వాసవి విద్యాలయంలో చదువుతున్నావు. మీ పాఠశాలలో "ప్రథమ చికిత్స అవగాహనా సదస్సు" ఏర్పాటు చేసారు. కింది సూచనల అధారంగా పత్రికకు వార్తా నివేదిక నూరు పదాలలో రాయండి. **1 × 6 = 6**

రెడ్‌క్రాస్ సంస్థ, వాసవీ విద్యాలయం వారు సంయుక్తముగా ఏర్పరచిన సదస్సు – ప్రముఖ వైద్యులు పాల్గొనుట – విద్యార్థులకు ప్రథమ చికిత్స అవసరం తెలుపుట – గాయాలు తగిలిన వారికి, కళ్ళు తిరిగి పడినవారికి గుండె నొప్పి వచ్చిన వారికి, తేలు లేదా పాము కాటుకు తీసుకోవలసిన ప్రథమ చికిత్సలు, – ఆరోగ్యమే మహాభాగ్యం అన్న అంశంపై వక్తృత్వ పోటీ – సమీర, శ్రీకర్ విజేతలు – ప్రధానోపాధ్యాయుల వందన సమర్పణతో కార్యక్రమం ముగియుట.

www.careerindia.com

CAREERINDIA

## భాగం – సి

4. కింది పద్యపాదానికి గణవిభజన చేసి దిగువనీయబడిన ప్రశ్నలకు కిందగల జవాబులలో సరియైన దానిని ఎన్నుకొని రాయండి. **4 × 1 = 4**

"ఒక మాటెవ్వని పేరు కర్ణములలో నొయ్యారమై సోకినన"

(i) పై పద్యపాదంలో గల గణాలు ఏవి ?

(అ) భ ర న భ భ ర వ  (ఆ) మ స జ స త త గ

(ఇ) న జ భ జ జ జ ర  (ఈ) స భ ర న మ య వ

(ii) పై పద్యపాదం ఏ వృత్త పద్యానికి చెందినది ?

(అ) మత్తేభం  (ఆ) ఉత్పలమాల

(ఇ) శార్దూలం  (ఈ) చంపకమాల

(iii) పై పద్యపాదంలోని అక్షరాల సంఖ్య ఎన్ని ?

(అ) 17  (ఆ) 20

(ఇ) 18  (ఈ) 19

(iv) పై పద్యపాదంలో యతిమైత్రి ఎన్నో అక్షరం ?

(అ) 10 వ అక్షకం  (ఆ) 14 వ అక్షరం

(ఇ) 12 వ అక్షరం  (ఈ) 13 వ అక్షరం

5. కింది ప్రశ్నలకు దిగువ ఇచ్చిన జవాబులలో సరియైన దానిని ఎన్నుకొని రాయండి. **4 × 1 = 4**

(i) బూర్గులవారు అలనాటి వామనమూర్తివలె ఇంతింతై ముల్లోకాలను ఆక్రమించేవాడు.

(అ) క్రమాలంకారము  (ఆ) అతిశయోక్త్యలంకారము

(ఇ) ఉపమాలంకారము  (ఈ) అర్థాంతరన్యాసాలంకారం

(ii) రామలక్ష్మ ణులు, సీత ఊర్మిళలను వివాహం చేసుకొనిరి.

(అ) అర్థాంతరన్యాసాలంకారము  (ఆ) క్రమాలంకారము

(ఇ) ఉపమాలంకారము  (ఈ) అతిశయోక్త్యలంకారము

www.careerindia.com

CAREERINDIA

(iii) అతిశయోక్త్యలంకారానికి ఉదాహరణ

(అ) ఉల్లాసంబట్టలేక ఒకటే చెప్పుకపోతుండడు వసదాగిన పిట్టోలె.

(ఆ) అతడు తాటి చెట్టంత పొడవున్నాడు.

(ఇ) పుస్తక పఠనం, వ్యాయామం జ్ఞానాన్ని, ఆరోగ్యాన్ని కలిగిస్తాయి.

(ఈ) శివాజీ కళ్యాణ దుర్గాన్ని సాధించాడు, వీరులకు సాధ్యము కానిది లేదు కదా !

(iv) సమర్థించవలసిన అర్థాన్ని సమర్థించుట

(అ) అతిశయోక్తి

(ఆ) ఉపమాలంకారము

(ఇ) క్రమాలంకారము

(ఈ) అర్థాంతరన్యాసాలంకారము

6. ప్రశ్నల దిగువ ఇచ్చిన సమాధానాలలో సరైన దానిని ఎన్నుకొని రాయండి. **4 × 1 = 4**

(i) 'ఇవ్వీడు' – ఇది ఏ సంధికి ఉదాహరణ ?

(అ) ద్విరుక్తటకార సంధి (ఆ) రుగాగమ సంధి

(ఇ) గసడదవాదేశ సంధి (ఈ) త్రిక సంధి

(ii) తత్సమములు అనగానేవి ?

(అ) ఆంగ్లపద సమానములు (ఆ) సంస్కృతముతో అసమానములు

(ఇ) అచ్చతెలుగు పదములు (ఈ) సంస్కృత ప్రాకృత సమానములు

(iii) ద్విరుక్తటకార సంధికి ఉదాహరణ ఏది ?

(అ) కట్టకడ (ఆ) కట్టెదుట

(ఇ) పట్టపగలు (ఈ) నట్టనడుమ

(iv) బీద, జన, గొడ్డు మొ. పదాలను ఏమంటారు ?

(అ) కడాదులు (ఆ) ఏమ్యాదులు

(ఇ) కళలు (ఈ) పేదాదులు

www.careerindia.com

CAREERINDIA

7. కింది జాతీయాల్లో **రెండింటికి** అర్థం రాసి, సొంత వాక్య ప్రయోగం చేయండి. **2 × 2 = 4**

(i) అగ్గిబుక్కు

(ii) భగీరథ ప్రయత్నం

(iii) ఆలవాలం

(iv) కొంగు బంగారం

8. కింది సామెతలలో **నాల్గింటికి** అర్థాలు రాయండి. **4 × 1 = 4**

(i) ఏగూటి చిలుక ఆగూటి పలుకే పలుకుతుంది.

(ii) గాలికి గడ్డపారలు కొట్టుక పోయినయట.

(iii) పిట్ట కొంచెం కూత ఘనం.

(iv) చెరువులో పడ్డోన్ని తీసి బావిలేసినట్లు.

(v) కొరివితో తల గోక్కొను.

(vi) అందరూ అందలమెక్కితే మోసేదెవరు.

(vii) చవి ఎరిగిన కుక్క చావగొట్టినా పోదు.

(viii) పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం.

**భాగం – డి**

9. (i) కింది వాక్యాలలోని పర్యాయ పదాలు గుర్తించి రాయండి. **2 × 2 = 4**

(అ) రైతు శ్రమించి తన పొలంలో బంగారం పండించి పుత్తడి బొమ్మలాంటి తన కూతురకు వివాహం చేసాడు.

(ఆ) ఆగ్రహం అనర్థాలకు మూలమని క్రోధాన్ని జయించినవారు మహనీయులుగా మిగులుతారని పెద్దల మాట.

(ii) కింది వాక్యాలలోని గీత ఉంచిన పదాలకు నానార్థములు రాయండి. **2 × 2 = 4**

(అ) ధర్మరాజు తన రాజ్యాన్ని <u>పణంగా</u> పెట్టి జూదమాడి తన <u>పణం</u> అంతా ఓడిపోయాడు.

(ఆ) దశరథ మహా<u>రాజును</u> రాముడు ఆకాశంలోని <u>రాజును</u> తెమ్మని అడిగాడు.



www.careerindia.com

CAREERINDIA

(iii) కింది వాక్యాలలోని ప్రకృతి–వికృతులను గుర్తించి వేరు చేసి రాయండి. **4 × ½ = 2**

(అ) కృష్ణదేవరాయలకు అనేక మంది కవులు తమ కబ్బములను అంకితమిచ్చిరి. అతడు స్వయముగా ఆముక్తమాల్యద అను కావ్యమును రచించెను.

(ఆ) మత్స్యముల వంటి కన్నులుగల స్త్రీ మచ్చెములు పట్టుకొన్నది.

(ఇ) మనదేశము రతనాలకు నిలయం, రత్నముల వ్యాపారం మనదేశములో ఎప్పటినుండో ఉంది.

(ఈ) తనకు నచ్చిన రంగంలో పయనం సాగించడానికి కలాం ఢిల్లీకి ప్రయాణం ఆరంభించాడు.

10. కింది ప్రశ్నలలో **రెండిటికి నూరు** పదాలలో సమాధానాలు రాయండి. **2 × 4 = 8**

(అ) "గోలకొండ పాదుషాలు సాహిత్య పోషకులు" అనడానికి ఉదాహరణలు తెలపండి.

(ఆ) "సంపాదకీయాలు సమకాలీన అంశాలను ప్రతిబింబిస్తాయి" దీనిని సమర్థిస్తూ రాయండి.

(ఇ) ఆదిరాజు వీరభద్రరావు గురించి నీకు తెలిసినది రాయుము.

(ఈ) తెలంగాణము ఈజిప్టు వలె ప్రపంచపు అంగడి అనడానికి కారణాలు రాయండి.

11. కింది పద్యాలలో **ఒక** దానికి ప్రతిపదార్థం రాయండి. **1 × 8 = 8**

(i) సిరిలేకైన విభూషితుండె యయి భాసిల్లున్ బుధుండౌదలన్
గురుపాదానతి కేలనీగి చెవులందున్విన్కి వక్త్రంబునన్
స్థిర సత్యోక్తి భుజంబులన్విజయమున్ చిత్తంబునన్ సన్మనో
హర సౌజన్యము గల్గినన్ సురభిమల్లా ! నీతి వాచస్పతీ !

(ii) వేదపురాణ శాస్త్ర పదవీ నదవీయసియైన పెద్ద ము
త్తైదువ కాశికానగర హాటకపీఠ శిఖరాధిరూఢ య
య్యాదిమ శక్తి, సంయమివరా ! యిటు రమ్మని పిల్చె హస్త సం
జ్ఞాదరలీల రత్న ఖచితాభరణంబులు ఘల్లు ఘల్లనన్

www.careerindia.com

CAREERINDIA

12. కింది ప్రశ్నలలో **రెండింటికి నూరు** పదాలలో సమాధానాలు రాయండి. **2 × 4 = 8**

(అ) వేణుగోపాల శతక కవి నరరూప రాక్షసులంటే ఎవరు అని చెప్పాడు ?

(ఆ) శ్రీనాథ కవిసార్వభౌముని పరిచయం చేయుము.

(ఇ) ఆకలి కారణంగా వ్యాసుడు కాశీనగరాన్ని శపించాలనుకున్నాడు కదా ! 'ఆకలి వలన కలిగిన కోపం మనిషి విచక్షణను నశింపజేస్తుంది'. అనే విషయాన్ని వివరించండి.

(ఈ) "మనుషులు పదుగురు కూడితే ఒక ఊరవుతుంది" అని 'సినారె' ఎందుకు అని ఉంటాడు ?

13. కింది ప్రశ్నలలో **రెండింటికి నూట ఇరవై** పదాలలో సమాధానాలు రాయండి. **2 × 5 = 10**

(అ) రామాయణం ఆధారంగా అన్నదమ్ముల అనుబంధాన్ని విశ్లేషించండి.

(ఆ) వాలి సుగ్రీవుల విరోధం గురించి రాయండి.

(ఇ) హనుమంతుడు లంకను కాల్చి వచ్చి, సీత జాడను రామునికి నివేదించిన వృత్తాంతము వివరించండి.

(ఈ) వానర సైన్యానికి రాక్షసులకు మధ్య జరిగిన యుద్ధం వివరాలను తెలపండి.

www.careerindia.com